

అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి

భగత్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): అమరవీరుల స్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ అన్నారు. సోమవారం నగరంలో ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం అమరవీరుల వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్య కోసం సమ సమాజ స్థాపనే ధ్యేయంగా అధిపత్యం, అనువాద, విద్య కాషాయీకరణకు వ్యతిరేకంగా పీడీఎస్‌యూ ఉద్యమించిందన్నారు. పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీమాన్, జగన్, రంజిత్, సురేష్, నవీన్, అకాష్, ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.



జేపీసీ నాయకులు బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేస్తున్న మైలారం మైసమ్మ గుట్ట ప్రాంతం

వారధి కోసం పోరుబాట

మానేరుపై వంతెన నిర్మించాలని డిమాండ్

- జేపీసీగా ఏర్పడ్డ మూడు మండలాల ప్రజలు
- జిల్లా కేంద్రంలో ఏడుగంటలపాటు దీక్ష

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

దిగువ మానేరు రిజర్వాయర్ (ఎల్‌ఎండీ) నిర్మాణం కోసం తమకు జీవనాధారమైన భూములను ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఇచ్చారు. మిగిలిన భూమిలో వ్యవసాయం చేస్తూ భూమిలేని వారు ఇతర వృత్తులను ఆధారం చేసుకొని జీవిస్తున్నారు. ప్రభుత్వం నిర్మించిన ఈ రిజర్వాయర్ కారణంగా వారికి ఎన్నో కష్టాలు ఎదురయ్యాయి. రిజర్వాయర్ నిర్మాణంతో మూడు మండలాలకు మూలాధారమైన రోడ్డు నీటిలో మునిగింది. ఈ కారణంగా వారు దూరభారమైన ప్రయాణం చేస్తూ జిల్లా కేంద్రానికి చేరుకోవలసిన పరిస్థితి ఉత్పన్నమైంది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి విద్యనభ్యసించడం కష్టసాధ్యంగా మారడంతో కొందరు విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి. ఆరోగ్యం విషమిస్తే సకాలంలో వైద్యం అందే అవకాశం లేని పరిస్థితిని ఆ మండలాల ప్రజలు ఎదుర్కొంటున్నారు. ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధులను కలుస్తూ మానేరుపై వంతెన నిర్మాణం చేయమని కోరుతున్నా ప్రయోజనం లేకుండా పోయింది. చివరకు ఈ మండలాల ప్రజలు జేఏసీగా ఏర్పడి మానేరు వంతెన సాధన కోసం ఉద్యమిస్తున్నారు.

మూడు మండలాలకు ప్రయోజనం

మానేరు వంతెన సాధన జేఏసీ ఆధ్వర్యంలో మండలాల స్థాయిలో పలు ఆందోళనలు చేపట్టిన ప్రజలు ప్రభుత్వం నుంచి కదలిక లేక పోవడంతో తమ ఆందోళన వేదికను జిల్లా కేంద్రానికి మార్చుకున్నారు. సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం మండలాలకు చెందిన ప్రజలు కలెక్టరేట్ ఎదుట ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు దీక్షను చేపట్టారు. లోయర్ మానేరు డ్యాం (ఎల్‌ఎండీ) నిర్మాణం కోసం ఈ మూడు మండలాలకు చెందిన ప్రజలు వేలాది ఎకరాలను ఇచ్చారు. డ్యాం నిర్మాణంతో గన్నేరువరం మండలం నుంచి జిల్లా కేంద్రానికి చేరుకోవాలంటే 40 కిలోమీటర్లు, బెజ్జంకి నుంచి కరీంనగర్‌కు చేరుకోవడానికి 45, ఇల్లంతకుంట నుంచి వస్తే 50 కిలో మీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. డ్యాం బ్యాక్ వాటర్ ఉండే లారెల్స్ పాఠశాల వెనుక ప్రాంతం నుంచి గన్నేరువరం వరకు నదిపై మైసమ్మగుట్ట వరకు 1.25 కిలోమీటర్ల మేర బ్రిడ్జి నిర్మిస్తే గన్నేరువరం ప్రజలు తొమ్మిది కిలో మీటర్లు, బెజ్జంకి ప్రజలు 20 కిలోమీటర్లు, ఇల్లంతకుంట ప్రజలు 23 కిలోమీటర్లు...

మిగతా 8వ పేజీలో...



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న జేపీసీ నాయకులు

మానేరుపై బ్రిడ్జి నిర్మించాలి..

సుభాష్‌నగర్: గన్నేరువరం, ఇల్లంతకుంట, బెజ్జంకి మండలాల ప్రజల సౌకర్యార్థం మానేరుపై బ్రిడ్జి నిర్మించాలని జేపీసీ నాయకులు కోరారు. సోమవారం జేపీసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట దీక్ష నిర్వహించారు. దీక్షలో జేపీసీ చైర్మెన్ సంపతి ఉదయ్, పురంశెట్టి బాలయ్య, గంప వెంకన్న, గువ్వ వీరయ్య, జక్కనపల్లి గణేశ్, జక్కనపల్లి వీరయ్య కుమ్మరి సంపత్, సీపీఐఎంఎల్ నాయకులు బామండ్ల రవీందర్, వరాల పరశురాములు, మర్రి వెంకటమల్లు, తోట కోటేశ్వర్, విలాసాగరం రామచంద్రం పాల్గొన్నారు.

దూరం తగ్గుతుంది...



- వరాల పర్శరాములు, మైలారం, గన్నేరువరం మండలం

మేము ప్రతి రోజు కరీంనగర్‌కు వస్తుంటాం. ప్రస్తుతం కరీంనగర్‌కు రావాలంటే 40 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది. అన్నింటికి దూరంగా ఉండడం వల్ల విద్య, వైద్యం అందడం లేదు. బ్రిడి నిర్మిస్తే 32 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది.

ఇబ్బందులు తొలగుతాయి...



- గాదం స్వామి, బెజ్జంకి మండలం

బ్రిడ్జీ నిర్మిస్తే మా ఇబ్బందులు తొలగుతాయి. బ్రిడ్జి లేక 36 కిలోమీటర్లు తిరిగి రావాల్సి వస్తుంది. బ్రిడ్జీ నిర్మిస్తే మాకు 20 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. విద్యార్థులు, వైద్యం కోసం కరీంనగర్‌కు వచ్చేవారు ఇబ్బందులు పడుతున్నారు.

పంట అమ్మితే సగం డబ్బులు రవాణాకే...



- రాగటి రాజారత్నం, నర్సక్కపేట, ఇల్లంతకుంట మండలం

మా మండలంలో చాలా గ్రామాల్లో కూరగాయలు పండిస్తుంటాం. వాటిని కరీంనగర్ మార్కెట్‌కు తీసుకువస్తాం. దూరం ఎక్కువగా ఉండడం వల్ల కూరగాయలు అమ్మగా వచ్చిన దాంట్లో సగం రవాణాకే ఖర్చవుతోంది. బ్రిడ్జి నిర్మిస్తే దూరం తగ్గడంతోపాటు ఖర్చులు తగ్గుతాయి.

నగరంలో సమస్యలు పరిష్కరించాలి

- కోనో కార్పస్ చెట్లను తొలగించాలి
- నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా



నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

కరీంనగర్ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాయలం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ సమస్యలతో ప్రజలు సతమవుతున్నా నగరపాలక సంస్థ పాలకవర్గం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రధాన రహదారుల్లోని డివైడర్లలో నాటిన కోనో కార్పస్ చెట్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో కోతులు, వీధికుక్కలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. వాటి నుంచి ప్రజలను కాపాడాలని కోరారు. డంపింగ్‌యార్డు నుంచి వచ్చే పొగతో పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యార్డును ఇతర ప్రాంతానికి తరలించాలని కోరారు. కరీంనగర్ పరిసరాల్లోని ప్రభుత్వ శిఖం, ఎస్సారెస్పీ భూములు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీలకు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో గాజుల కనకరాజు, కొంపల్లి అరవింద్, కండె రాజు, డబిల్కర్ శ్రీకాంత్, రేణిగుంట అవినాష్, రాము, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్

మానకొండూర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. మండలంలోని చెంజర్లలో నిర్వహిస్తున్న సర్వేను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యూమరేట్లు గ్రామాల్లో స్టిక్కర్ వేసిన ప్రతి ఇంటికి వెళ్లి సమాచారాన్ని నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు అంకితాభావంతో పని చేసి సర్వేనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి శ్రీకాంత్ ఉన్నారు.

• **తిమ్మాపూర్:** సమగ్ర సర్వేను నిర్దిష్ట వ్యవధిలోగా పూర్తి చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్ అధికారులను ఆదేశించారు. అలుగునూర్‌లోని పలు నివాస గృహాల్లో సర్వే జరుగుతున్న తీరును ఆర్వీ కర్ణన్, కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పరిశీలించారు. సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు, సూపర్‌వుజర్లతో ఆయన మాట్లాడారు. కుటుంబ సభ్యులు అందుబాటులో ఉన్న సమయంలో సర్వే చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి, మెప్మా పీడీ స్వరూపారాణి పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని వంకాయగూడెంలో సమగ్ర సర్వేను ఆర్వీ కర్ణన్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కుటుంబ ఆర్థిక స్థితిగతులు, కుటుంబ సభ్యుల సంఖ్య, ఆరోగ్య పరిస్థితిపై కుటుంబ యజమానితో మాట్లాడి సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు.



:అలుగునూర్‌లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రత్యేక అధికారి ఆర్వీ కర్ణన్

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన

కేశవపట్నం వ్యవసాయ మార్కెట్లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం జిల్లా ప్రత్యేకాధికారి ఆర్వీ కర్ణన్ పరిశీలించారు. సన్నరకం వరిధాన్యంపై వివరాలు అడిగారు. వరిధాన్యం కొనుగోళ్లపై రైతులతో మాట్లాడారు. ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను పౌరసరఫరాల అధికారిని అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు.

కలెక్టర్, ఉద్యోగులపై దాడి శోచనీయం

సుభాష్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్, కొడంగల్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డితోపాటు ప్రభుత్వ ఉద్యోగులపై కొందరు వ్యక్తులు దాడి చేయడం ఖండనీయమని టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం నగరంలోని ప్రభుత్వ ఐటీఐలో టీఎన్‌జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ఉద్యోగులపై కర్రలు, రాళ్లతో విచక్షణారహితంగా దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బందులు ఉంటే వాటి పరిష్కారాన్ని అనేక మార్గాలు ఉన్నాయని, చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడి చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దాడి చేసినవారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు గంగారపు రమేశ్, పట్టణ అధ్యక్షుడు సర్దార్ హర్మిందర్‌సింగ్, పాలిటెక్నిక్ ఉద్యోగుల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నజీముద్దీన్, రాజు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయ సంఘాలవి అసత్య ఆరోపణలు'

కరీంనగర్ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): డీటీఎఫ్, టీపీటీఎఫ్, ఇతర సంఘాలు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారి సీహెచ్‌వీఎస్ జనార్దన్‌రావు ఒక ప్రకటనలో ఖండించారు. ఆ రెండు సంఘాలు ఈ నెల 13న కలెక్టరేట్ ఎదుట ధర్నా చేయాలని నిర్ణయించాయని, ఆ సంఘాల డిమాండ్లను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లానని చెప్పారు. కొంత మంది ఉపాధ్యాయులు బదిలీల్లో స్పౌస్ పాయింట్లను తప్పుగా విని యోగించుకొని వారి స్పౌస్ పని చేసే చోటికి దూరంగా బదిలీ కోరుకున్నారని చెప్పారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాలకు అనుగుణంగా వారిని సస్పెండ్ చేశామని, విచారణ పెండింగ్‌లో ఉంచి వారిని మళ్లీ నియమించామన్నారు. పదో తరగతి పరీక్షలు, స్పాట్ వాల్యుయేషన్ విధుల్లో సస్పెండ్ అయిన ఉపాధ్యాయుల సస్పెన్షన్ పీరియడ్, క్రమశిక్షణ చర్యలు ముగిసిన తర్వాత నిబంధనల మేరకు వారిని రెగ్యులరైజ్ చేస్తామని చెప్పారు. మరో 12 డిమాండ్లపై ఉన్నతాధికారులు, ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనవసర ఫార్మాట్లు, అనవసరమైన సమాచారాన్ని తెప్పించుకోవడం జరుగదని అన్నారు. ఉపాధ్యాయుల అన్ని డిమాండ్లకు పరిష్కారం లభించిందని డీఈవో ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ Perala Sharada W/o. Krishna Rao, Age: 41 years, Occ: House Hold, R/o. Theegalaguttapally, Dist: karimnagar గారు

RCC Dismental H.No. 1-34 in extend of 393.25 Sq. yards (or) 330.33 Sq.mtrs Situated at Theegalaguttapally, Karimnagar, Registration Dist: Karimnagar లో కల ఈ హద్దులు: తూర్పు: Land of Others, పడమర: 20feet wide Road, ఉత్తరము: 10' Feet wide Road, దక్షిణం: House of 1-35 Perla Krishna Rao

కలదాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి కరీంనగర్-II వారి వద్ద తనఖా పెట్టుచున్నారు కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు గాని ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా శ్రీ BUGGAVEEDI RAVI THEJA S/o. BUGGAVEEDI VENKATESWARLU, AGE: 32 YEARS OCC: BUSINESS R/O. H.NO. 10-3-623/5, MEHERNAGAR, KARIMNAGAR. 505001 Open land measuring 968.00 sq. yds in Sy. No. 149A/A/2 and 847.00 sq.yds in Sy No. 149A/B Total: 1815.00 Sq.yds OR 1524.6 sq. Mtrs. Situated at GATTUBUTHKUR Village, Gangadhara Mandal, Karimnagar District, Sub-District Gangadhara లో కల ఈ హద్దులు: తూర్పు: Land of Donor, పడమర: 30feet wide Road, ఉత్తరము: 30 Feet wide Road, దక్షిణం: Land of Meesa Lavanya

కలదాని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచి కరీంనగర్-II వారి వద్ద తనఖా పెట్టుచున్నారు కావున ఎవరికయినా ఎలాంటి హక్కులు గాని ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
3-7-852/1, వావిలాలపల్లి, కరీంనగర్.
సెల్: 9849331558



వాహనంలో తీసుకు వచ్చిన పత్తి చూపిస్తున్న రైతు

నేటి నుంచి యథావిధిగా పత్తి కొనుగోళ్లు

- సీసీఐ- జిన్నింగ్ మిల్లుల యజమానుల మధ్య చర్చలు సఫలం

జమ్మికుంట, నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లు యథావిధిగా జరుగనున్నాయి. సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానుల మధ్య జరిగిన చర్చలు సఫలమయ్యాయి. దీంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. సీసీఐ నిబంధనలకు వ్యతిరేకంగా జిన్నింగ్ మిల్లుల యజమానులు సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లు నిలిపి వేస్తామని నోటీస్ ఇచ్చారు. దీంతో స్థానిక మార్కెట్ యార్డులో పత్తి కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఎప్పటిలాగే పత్తి అమ్ముకునేందుకు మార్కెట్‌కు వచ్చిన రైతులు ఆందోళన చెందారు. రైతుల పరిస్థితిని గమనించిన మార్కెట్ అధికారులు గ్రేడ్-2 వ్యాపారులతో పత్తి కొనిపించారు. వారు క్వింటాల్‌కు 6,750 రూపాయలు చెల్లించి పత్తి కొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

CHANGE OF SURNAME

★ I, G. SRIKANTH, S/O. G. SATYA REDDY, R/O. H.NO. 6-4/2, BHEEMAPURAM, CHINTHAREVULA, DHAROOR, MAHABUBNAGAR. HAVE CHANGED MY NAME AS "SRIKANTH REDDY GALLA" S/O. SATYAREDDY GALLA, R/O. H.NO.3-48/A/1, MITTA, BHEEMPURAM, NEAR WATER TANK, CHINTHAREVULA, JOGULAMBA GADWAL DISTRICT, TELANGANA.

AJK-16144

CHANGE OF SURNAME

★ I, PEDDIREDDY SHANTHAMMA, W/O. PEDDIREDDY CHANDRAIAH, R/O. ALUGUNOOR, KARIMNAGAR. HAVE CHANGED MY NAME AS "PEDDIREDDY SHANTHA ", W/O. PEDDIREDDY CHANDRAIAH.

AJK-16145

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటన దారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్: 9703618691, 99854 10640
జగిత్యాల :- సెల్ : 99854 11262
మెట్‌పల్లి :- సెల్ : 70131 42966
వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063
పెద్దపల్లి :- 95509 00238

ఆంధ్రజ్యోతి



కార్ అండ్ బైక్ రేస్

నవంబర్ నెల కూపన్ నంబర్ - 1

పాఠకుని పూర్తి పేరు : ....
డోర్ నెంబరు : ....
వీధి పేరు : ....
గ్రామం / పట్టణం : ....
మండలం : ....
జిల్లా : ....
పోస్టల్ పిన్‌కోడ్ : ....
ఫోన్ నంబర్ : ....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది నవంబర్ నెల మొదటి కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి మీ వద్దనే ఉంచి నాలుగు నెలలు అయిన తర్వాత మొత్తం 12 కూపన్లను నాలుగు సెట్లుగా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.



నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.

కూపన్లు పంపవలసిన చిరునామా

ఆంధ్రజ్యోతి బిల్డింగ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ,
మానేర్ బైపాస్ రోడ్, తీగల వంతెన దగ్గర, కరీంనగర్.
సెల్ : 99854 11271, 99854 11274

హత్యాయత్నం కేసులో ఒకరి అరెస్టు

సుల్తానాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో ఒకరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రావణ్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన వీరగోని అనిల్ అనే వ్యక్తి తన భార్యపై చేయి చేసుకోగా ఆ విషయాన్ని బాధితురాలు తన తల్లితండ్రులకు చెప్పుకుంది. బాధితురాలి తండ్రి, సోదరులు కాట్నపల్లి చేరుకుని ఈ విషయమై అనిల్‌ను ప్రశ్నించగా అనిల్ తన మామ, బావమరిదిపై కత్తితో దాడిచేసి గాయపరిచాడు. బాధితుల పిర్యాదు మేరకు అనిల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. సోమవారం అనిల్‌ను అరెస్టు చేసి రిమాండ్ తరలించామని తెలిపారు.

మట్టి టిప్పర్ పట్టివేత

సుల్తానాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్‌ను సోమవారం పట్టుకున్నామని ఎస్ఐ శ్రావణ్ తెలిపారు. సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి వద్ద సోమవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా మట్టి తరిస్తున్న టిప్పర్ పట్టుబడిందని, కరీంనగర్ జిల్లా చొప్పదండి ప్రాంతం నుంచి మట్టిని కాట్నపల్లి వైపు మట్టిని తరలిస్తున్నారన్నారు. టిప్పర్‌ను పట్టుకుని పోలీస్‌స్టేషన్ తరలించామని ఎస్ తెలిపారు.

జ్వరంతో అంగన్‌వాడీ టీచర్ మృతి

ఓదెల నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పిట్టల ఎల్లయ్యపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్ ఎలువాక శారద (35) సోమవారం జ్వరంతో మృతి చెందింది. పిట్టల ఎల్లయ్యపల్లిలో అంగన్‌వాడీ టీచర్‌గా విధులు నిర్వహించే శారదకు పది రోజుల క్రితం తీవ్రజ్వరం రావడంతో కరీంనగర్ లోని ఓ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది.

కారు, బైక్ ఢీ: ఒకరికి గాయాలు

శంకరపట్నం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలం మొలంగూర్ బీసీ కాలనీలో బైక్‌ను కారు ఢీ కొన్న ఘటనలో చింతలపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతలపల్లి గ్రామానికి చెందిన మునిగంటి అయిలయ్య బైక్‌పై వెళుతుండా మొలంగూర్ బీసీ కాలనీ వద్ద వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొంది. దీంతో అయిలయ్య తీవ్రంగా గాయపడ్డాడు. గమనించిన స్థానికులు 108లో హుజూరాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ధర్మపురిలో చోరీ

ధర్మపురి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి పట్టణంలోని కమలాపూర్ రోడ్ సమీపంలో ఎలిగేటి లక్ష్మణ్ అనే వ్యక్తి ఇంటిలో ఆదివారం రాత్రి చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి ఇంటి తాళాలు పగుల గొట్టి లోనికి ప్రవేశించారు. అనంతరం ఇంటిలో గల ఆరుతులాల బంగారు ఆభరణాలు, రూ 20వేలు నగదు అపహరించారు. జగిత్యాల నుంచి చేరుకున్న క్లూస్ టీమ్ ఆధారాలు సేకరించారు. బాధితుడు లక్ష్మణ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చుట్టూ పచ్చని చెట్లు. ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణం. ఎత్తైన కొండ మీద సోమేశ్వర దేవాలయం. ఇవన్నీ భక్తులను కట్టిపడేస్తున్నాయి. చుట్టు పక్కల ప్రాంతాలే కాకుండా ఇతర జిల్లాల నుంచి కూడా స్వామి దర్శనం కోసం పెద్ద ఎత్తున భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు చేస్తుంటారు. శ్రావణ, కార్తీక మాసాల్లో భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. కానీ భక్తులకు కనీస సౌకర్యాలు మాత్రం కరువు అనే చెప్పాలి. స్వామి వారు ఎత్తైన గుట్టపైన ఉండడంతో భక్తులు ఎక్కేందుకు సరైన రహదారి సౌకర్యం లేదు. ఘాట్ రోడ్డు నిర్మాణం చేపడుతామని ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చినా అది అమల్లోకి మాత్రం రావడం లేదు. దీంతో భక్తుల కష్టాలు అలానే కొనసాగుతున్నాయి.



మల్లాపూర్ సోమేశ్వరకొండ ఆలయంలో భక్తులు(ఫైల్)

ప్రకృతి అందాల మధ్య.. సోమేశ్వర గుట్ట

- నిత్యం వేల సంఖ్యలో భక్తుల రాక..
- ఘాట్ రోడ్డు సౌకర్యం లేక భక్తుల ఇక్కట్లు



మల్లాపూర్ సోమేశ్వరకొండపైకి మెట్ల గుండా వెళ్లుతున్న భక్తులు

మల్లాపూర్, నవంబరు, 11 (ఆంధ్రజ్యోతి) : జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఎత్తైన కొండమీద ప్రకృతి అందాల మధ్య ఉన్న కనక సోమేశ్వర స్వామి భక్తులను ఆకట్టుకున్నాడు. కోరిన కోరికలు తీర్చే స్వామిగా,పురాతన పుణ్యక్షేత్రంగా కొండపై ఆలయ నిర్మాణం చేపట్టారు. ప్రతి ఏటా శివరాత్రి, కార్తీక, శ్రవాణ మాసాల్లో సమయంలో దేవాలయంలో ఘనంగా జరిగే ఉత్సవాలకు పలు జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ముఖ్యంగా ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు కాలినడకన కొండపైకి చేరుకుంటారు. ముఖ్యంగా కార్తీక మాసంలో ఎక్కువగా శివుడికి దీపాలు వెలిగించి స్వామి వారికి మొక్కులు చెల్లించుకుంటారు భక్తులు. అయితే ఇంత మంది భక్తులు వస్తున్నా వారికి కనీస సౌకర్యాలు కరువవుతున్నాయి. కొండపైన ఉన్న స్వామి వద్దకు వేళ్లేందుకు సరైన రోడ్డు లేకపోవడం గమనార్హం. మట్టి రోడ్డు గుండా భక్తులు కొండ పైకి వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గ్రామానికి వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులకు తెలిపినా వేయిస్తామని చెప్పి స్వామి వారిని దర్శించుకుంటారు. ఎన్నికల సమయంలో నాయకులు హామీలు ఇవ్వడమే కానీ గెలిచిన తరువాత ఇచ్చిన హామీలు మాత్రం నెరవేర్చడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రజాప్రతినిధుల సూచనల మేరకు అధికారులు రోడ్డు నిర్మాణం కోసం అంచనా అంటూ తూతూ మంత్రంగా పరిశీలన చేస్తుంటారే గానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడడం లేదు.

నిధులు మంజూరైనా..

అసెంబ్లీ ఎన్నికల ముందుకు టీటీడీ డైరెక్టర్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆలయ అభివృద్ధి పనుల కోసం పది కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించారు. నిధులు మంజూరై సంవత్సరం గడుస్తున్నా ఘాట్ రోడ్డు నిర్మాణం మాత్రం జరగలేదు. నిధులు మంజూరు కావడం ఆ వెంటనే అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో పనుల ప్రారంభోత్సవానికి వేసిన శిలాఫలకం వరకే ఆగిపోయింది. ఆ తరువాత కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ఇకదాని ఊసే లేకుండా పోయింది. దీంతో భక్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు దృష్టి సారించి ఆలయ ఘాట్‌రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రజలు, భక్తులు కోరుతున్నారు.

సౌకర్యాలు కల్పించాలి..



స్వామి దర్శనం కోసం కొండపైకి వస్తుంటాము. ముఖ్యంగా శ్రావణ, కార్తీక మాసంలో బ్రహ్మ మూర్తంలో స్వామి వారిని దర్శించుకుంటాము. కుటుంబ సభ్యులంతా కలిసి వస్తాము. కానీ ఇంతగా భక్తులు వస్తున్నా సౌకర్యాలు మాత్రం అందుకు తగ్గట్టుగా లేవు. కొంగపైకి ఎక్కేందుకు భక్తులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వయసు పైబడిన వారు కొండపైకి ఎక్కలేకపోతున్నారు. ఇబ్బందులు లేకుండా రోడ్డు ఏర్పాటు చేస్తే బాగుంటుంది.

- ర్యాగేళ్ల మనీషా, మొగిలిపేట భక్తురాలు

రోడ్డు నిర్మాణం చేపట్టాలి



ఎన్నికల్లో నాయకులు ఇచ్చిన హామీల్లో భాగంగా ఆలయానికి ఘాటు రోడ్డు నిర్మాణం. చేపట్టాలి. కోరిన కోరికలు తీర్చే అతి పురాతన ఆలయంగా ఏళ్ల కిత్రం వెలిసినప్పటి స్వామి వారి దర్శనం కోసం ఇతర జిల్లాల నుంచి వేల సంఖ్యలో భక్తులు వస్తారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు దృష్టి సారించి రోడ్డు నిర్మాణం చేపట్టాలి.

- శివ శ్రీనివాస్, మల్లాపూర్ భక్తుడు

గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం

- వేములవాడలో మంత్రి పొన్నం ప్రభాకర్



వేములవాడలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

వేములవాడ కల్చరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): గత స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం చేసిన బీఆర్ఎస్ నేతలకు మాట్లాడే అర్హత లేదని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కార్తీక సోమవారం సందర్భంగా వేములవాడ రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కేటీఆర్ కాంగ్రెస్ బీసీలకు ఏం చేసిందని ప్రశ్నించారని, అసలు బీసీల గురించి మాట్లాడే అర్హత ఉందా? అని కేటీఆర్‌ను ప్రశ్నించారు. కేటీఆర్ బీసీల గురించి మాట్లాడాలంటే ఆ పార్టీ అధ్యక్ష పదవి, కార్యనిర్వాహక పదవి, ప్రతిపక్ష పదవులను బీసీ, ఎస్సీలకు ఇవ్వాలన్నారు. ఒక్కటి ఇచ్చినా మాట్లాడే అర్హత ఉంటుందన్నారు. బీఆర్ఎస్ హయాంలో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించారని, కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని ఆరోపించారు. ఆ వివరాల కోసం విచారణ చేయిస్తామని, చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ఈ కుల సర్వే దేశ వ్యాప్తంగా జరగాలని డిమాండ్ వస్తోందన్నారు. బీఆర్ఎస్, బీజేపీ సర్వేను అక్కడక్కడ అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రతీ తెలంగాణ పౌరుడు సహకరించాలన్నారు. సర్వే ఇబ్బంది పెట్టేందుకు, బలహీన వర్గాలకు మాత్రమే పరిమితమైంది కాదని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రణాళిక దిక్సూచి అవసరాల కోసం తీసుకుంటున్న సమాచారమని స్పష్టం చేశారు. ఎన్యూమరేటర్లకు సవచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే వాఖ్యలకు ప్రభావితం కావద్దని కోరారు. అంతకుముందు రాజన్న ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్‌మహాజన్ పూలమొక్కతో స్వాగతం పలికారు. కాగా పోలీసులు ఏర్పాటు చేసిన గౌరవవందనాన్ని స్వీకరించారు. సోమవారం తెల్లవారు జామున రాజన్న ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులతో కలిసి కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయ కల్యాణ మండపంలో అర్చకులు ఆశీర్వచనం, ఈవో వినోద్‌రెడ్డి రాజన్న ప్రసాదాన్ని అందజేశారు. ఆయన వెంట ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

గంభీరావుపేటలో గంగపుత్రుల రాస్తారోకో



గంభీరావుపేటలో రాస్తారోకో చేస్తున్న గంగపుత్రులు

గంభీరావుపేట, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమర వీరుల స్తూపం వద్ద సోమవారం రాత్రి గంగపుత్రులు రాస్తారోకో చేపట్టారు. చేప పిల్లలు పంపిణీ చేస్తామని మత్స్యశాఖ అధికారులు లింగన్నపేట సెంటర్‌కు రమ్మని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. గతంలో ఈ సమయానికి మానేరులో, చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేశామని, ఈ ఏడు చేప పిల్లలు ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని అన్నారు. లింగన్నపేట సెంటర్ వద్ద పొద్దంతా తిండి తిప్పలు లేక ఉంటే, చేప పిల్లలు ఇవ్వకుండా తిరిగి పొమ్మనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గంటల తరబడి ఆందోళన చేయడంతో వాహనాల రాకపోకలు స్తంభించాయి. దీంతో పోలీస్‌లు అక్కడకి చేరుకుని గంగపుత్రులను సముదాయించారు.

మాజీ సర్పంచుల కలెక్టరేట్ ముట్టడి ఉద్రిక్తం



కలెక్టరేట్ ఎదుట బైఠాయించిన మాజీ సర్పంచులు

సిరిసిల్ల కలెక్టరేట్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లాలో మాజీ సర్పంచుల ఫోరం జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం చేపట్టిన కలెక్టరేట్ ముట్టడి ఉద్రికత్తకు దారి తీసింది. పెండింగ్ బిల్లులు చెల్లించాలని శాంతియుతంగా నెల రోజులు రిలే దీక్షలు, అందోళనలు చేపట్టినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడంతో మాజీ సర్పంచులు కలెక్టరేట్‌కు తరలివచ్చారు. 2019 నుంచి 2024 వరకు ఉన్న పెండింగ్ బిల్లులు చెల్లించాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

రగుడు జంక్షన్ నుంచి ర్యాలీగా తరలి రావడంతో కలెక్టరేట్ ఎదుట పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్‌ను కలుస్తా మంటూ దూసుకెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. వినిపించుకోకుండా కలెక్టరేట్‌లోకి పరుగు తీయడంతో పోలీసులు గేట్‌లను మూసివేశారు. ఆగ్రహించిన మాజీ సర్పంచ్‌లు అక్కడే బైఠాయించారు. డీఎస్పీ చంద్ర శేఖర్‌రెడ్డి, టౌన్ సీఐ కృష్ణ ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడుతుండగానే కొందరు కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులు అడ్డుకొని మాజీ సర్పంచ్‌లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మాజీ సర్పంచ్‌లను పోలీసు వాహనాలల్లో కలెక్టరేట్‌లోకి తీసుకురాగా వారు కలెక్టర్ సందీప్ కుమార్ ఝాకు వినతి పత్రాన్ని అంజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పం చులు మాట్లాడుతూ గ్రామాల్లో రైతు వేదికలు, శశ్మాన వాటికలు, డంపింగ్ యార్డులు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలు, మిషన్‌భగరీథ పనులు, సీసీరోడ్లు, మురికికాలువలతోపాటు అనేక అభివృద్ధి పనులు చేపట్టినా బిల్లులు రాలేదని, వాటికోసం చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జేఏసీ జిల్లా అధ్యక్షుడు అక్కెనపెల్లి కరుణాకర్, ప్రధాన కార్యదర్శి దుమ్మ అంజయ్య, ఉపాధ్యక్షులు గణప శివజ్యోతి, చాకలి రమేష్, బొజ్జం మల్లేశం, కోల నర్సయ్య, వంశీకృష్ణరావు, గున్నాల లక్ష్మణ్, చల్లనారాయణ, బూర్గుల నందయ్య, పొన్నాల మల్లారెడ్డి పాల్గొన్నారు.

- కలెక్టరేట్ ఎదుట మాజీ సర్పంచులు పెండింగ్ బిల్లుల కోసం ఆందోళనలు చేస్తుండడంతో పోలీసులు గేట్లను మూసివేశారు. కలెక్టరేట్‌లో ప్రజావాణిలో పాల్గొనేందుకు వచ్చిన జిల్లా అధికారులతో పాటు ప్రజలను అనుమతించకపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసిన అనంతరం జిల్లా అధికారుల ఐడీ కార్డులను చూసి పంపించారు. దీంతో అధికారులతోపాటు ప్రజలు గంటల తరబడి నిరీక్షించారు.

క్రైం కార్నర్

తండ్రి కడసారి చూపు కోసం..

- ఐదు రోజులుగా ఫ్రీజర్‌లోనే కూతురు మృతదేహం
- బెయిల్ ఇవ్వని కోర్టు

సారంగాపూర్, నవంబరు. 11 (ఆంధ్రజ్యోతి) జగిత్యాల జిల్లా రేచిపల్లి గ్రామానికి చెందిన పోగుల రాజేశం మల్లీశ్వరి కూతురు లత అనుమానాస్పద స్థితిలో నిర్మల్ జిల్లా, దస్తూరాబాద్ మండలం, రేగోజీపేట గ్రామంలో ఐదు రోజుల క్రితం మృతి చెందగా ఆమె మృతదేహం తండ్రి కడసారి చూపు కోసం ఫ్రీజర్‌లోనే ఉంచారు. లత గత శుక్రవారం అత్తింట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబ సభ్యులు ఆమె మృతిపై అనుమానం వ్యక్తం చేస్తూ మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. లత తండ్రి రాజేశం 9నెలలుగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని జగ్దల్‌పూర్ జిల్లా జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మావోయిస్టులకు సహకరిస్తున్నాడనే అనుమానంతో పోలీసులు అతడిని అరెస్ట్ చేశారు. రాజేశం విడుదల కోసం పౌరహక్కుల నేతలు మాదన కుమారస్వామి, సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి అక్కడి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా ఎన్ఐఏ కోర్టు బెయిల్ మంజూరు చేయక పోవడంతో భార్య మల్లీశ్వరి పుట్టెడు దుఃఖంతో తిరుగు ప్రయాణం అయ్యారు. మంగళవారం లత అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

వీర్నపల్లి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మానసిక వైకల్యంతో బాధపడుతున్న గిరి జనుడు వ్యవసాయ మోటారు వద్ద ఏర్పాటు చేసిన స్టార్టర్ విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. వీర్నపల్లి మండలం వన్‌పల్లి గ్రామపరిధి కేలోత్ తండాలో ఆదివారం అర్ధ రాత్రి చోటు చేసుకున్న సంఘటన వివ రాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అజ్మీరా రెడ్డి (57) ఆదివారం రాత్రి తన సోదరుడి పొలం వద్ద ఉన్న స్టార్టర్ ఆఫ్ చేయడానికి వెళ్లాడు. స్టార్టర్ ఆఫ్ చేస్తుండగా అక్కడ పైకి తేలి ఉన్న సోలార్ విద్యుత్ తీగలకు చేయి తగిలి విద్యుదాఘాతానికి గురయ్యాడు. అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికు లు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా ఆసు పత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. అజ్మీరారెడ్డి మానసిక స్థితి సరిగా లేక సోదరుడు రమేష్‌తో కలిసి జీవనం కొనసాగిస్తున్నాడు. రమేష్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎల్లాగౌడ్ తెలిపారు.

జిన్నింగ్ మిల్లులో చెలరేగిన మంటలు



మంటలు చల్లార్చుతున్న అగ్నిమాపక సిబ్బంది

జమ్మికుంట రూరల్, నవంబర్ 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని హుజూరాబాద్ రోడ్డులో గల మురుగన్ ఇండస్ట్రీస్ (జిన్నింగ్ మిల్లు)లో సోమవారం మంటలు చెలరేగాయి. జిన్నింగ్ చేస్తుండగా యంత్రంలో వచ్చిన చిన్న రాయి వల్ల నిప్పు రవ్వలు ఏర్పడి పత్తిపై పడి మంటలు వ్యాపించాయి. గమనించిన మిల్లు నిర్వాహకులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. మిల్లులో పని చేస్తున్న కార్మికులు నీళ్లు చల్లి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక కేంద్రం మంటలను అదుపులోకి తీసుకు వచ్చింది. ఎనిమిది లక్షల విలువ గల పత్తి కాలిపోయిందని మిల్లు యాజమాని బచ్చు భాస్కర్ తెలిపారు.

కార్గిల్ లేక్‌లో దూకి కార్మికుడి ఆత్మహత్య

సిరిసిల్ల క్రైం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన పల్లె ఆంజనేయులు (50) అనే భవన నిర్మాణ కార్మికుడి కార్గిల్ లేక్‌లో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ నెల 9న ఇంట్లో నుంచి వెళ్లిన ఆంజనేయులు సోమవారం కార్గిల్‌లేక్‌లో శవమై తేలాడు. నీటిపై తేలియాడుతున్న మృతదేహాన్ని చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. కార్గిల్ లేక్ గట్టు వద్ద మృతుడికి సంబంధిచిన టిఫిన్ బాక్స్ మృతుడి జేబులో ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందిన చీటీ ఆధారంగా ఆంజనేయులుగా గుర్తించారు. ఆంజనేయులు వేములవాడలో భవన నిర్మాణ రంగంలో ఇసుక మోసే పని చేస్తాడు. అతడి భార్య 20 నెలల క్రితమే అనారోగ్యంతో మృతి చెందింది. వీరికి సంతానం లేదు. ఒంటరి జీవితంపై విరక్తితో ఆత్మహత్య చేసుకున్నాడని అంజనేయులు సోదరుడు సాయిలు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ సీఐ కృష్ణ తెలిపారు.

పొలాల్లో అగ్ని ప్రమాదం



కాలిపోయిన వరి పొలం

శంకరపట్నం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలో రాజాపూర్ శివారులో గుర్తు తెలియని వ్యక్తులు వరి కొయ్యలకు నిప్పంటించడంతో మంటలు కొయ్యని పొలాల్లోకి వ్యాపించి పంట కాలిపోయింది. బాధిత రైతు చింతిరెడ్డి మల్లారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సోమవారం ఉదయం వరి కొయ్యలకు గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. ఆ మంటలు సమీపంలో ఉన్న కోతకు వచ్చిన మల్లారెడ్డి పదెకరాల పొలంలోకి వ్యాపించి కొంత వరి పైరు దగ్ధమయింది. మల్లారెడ్డి సమాచారం తెలుసుకుని అప్రమత్తమై మంటలు ఆర్పివేశాడు. దీంతో కొంతమేర నష్టం వాటిల్లింది. వరి కొయ్యలకు నిప్పంటించిన వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత మల్లారెడ్డి కోరారు.

తండ్రిని హత్య చేసిన తనయుడి అరెస్టు

సుల్తానాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తండ్రిని హత్య చేసిన కేసులో తనయుడు తొట్ల తిరుపతి యాదవ్‌ను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. ఈ మేరకు అతన్ని రిమాండ్ చేయగా కోర్టు ఆదేశాల మేరకు జైలుకు తరలించినట్లు ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఎస్ తెలిపిన వివరాల ప్రకారం.. సుల్తానాబాద్ పట్టణంలోని యాదవనగర్‌కు చెందిన తొట్ల మధునయ్య(71) మధురమ్మ దంపతులకు ఒక కొడుకు తిరుపతితో పాటు ముగ్గురు కూతుళ్లు ఉన్నారు. అందరికీ వివాహాలు జరిగాయి. సింగరేణి కార్మికుడిగా పని చేసిన మధురయ్య 13 సంవత్సరాల క్రితం పదవీవిరమణ పొందారు. మధునయ్య పేరిట ఉన్న ఐదెకరాల పదమూడు గుంటల భూమిలో కొడుకు తిరుపతి, కోడలు పేరిట తలా రెండెకరాల భూమిని వారికి రిజిస్ట్రేషన్ చేయించాడు. మిగిలిన ఒక ఎకరం పదమూడు గుంటల భూమితో పాటు మొత్తం భూమిని కొడుకు కోడలు సాగు చేసుకుంటున్నారు. అయితే మధనయ్య వద్ద ఉన్న పదమూడు గుంటల భూమిని తన కూతుళ్లకు ఇద్దామని మధునయ్య మధురమ్మ దంపతులు నిర్ణయించి ఈ విషయాన్ని తన కొడుకు తిరుపతికి చెప్పారు. దానికి తిరుపతి ఒప్పుకోలేదు. ఈ విషయంలో తరుచూ గొడవలు జరుగుతున్నాయి. ఆదివారం కూడా గొడవ కాగా తిరుపతి తన తండ్రి మధునయ్యను కొట్టి చంపాడని ఎస్ఐ వివరించారు. మృతుడు మధునయ్య భార్య ఫిర్యాదు మేరకు తిరుపతి యాదవ్‌పై హత్య కేసు నమోదు చేసి అతడిని సోమవారం అరెస్టు చేశామన్నారు. కోర్టులో హాజరుపరుచగా రిమాండ్ విధించడంతో అతన్ని జైలుకు తరలించామని తెలిపారు.

ఉమ్మడి జిల్లా సబ్ జూనియర్ ఉషు పోటీలకు స్పందన

● 150 మంది క్రీడాకారుల హాజరు



ఉషు పోటీలను ప్రారంభిస్తున్న ఒలింపిక్ సంఘ ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు (ఆంధ్రజ్యోతి) 11: జిల్లా ఉషు అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లాస్థాయి సబ్ జూనియర్ ఉషు పోటీలకు విశేషస్పందన లభించింది. ఈ పోటీలకు ఉమ్మడి కరీంనగర్‌లోని రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, జగిత్యాల, కరీంనగర్‌లోని వివిధ ప్రాంతాల నుంచి 150 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ పోటీలను జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గసిరెడ్డి జనార్దన్‌రెడ్డి, ఉషు అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గోపు సుశాంక్‌రెడ్డి, బార విద్యా సాగర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉషు క్రీడతో విద్యా ర్థులలో శారీరక పటుత్వం పెరుగుతుందన్నారు. క్రీడలతో వివిధ ప్రాంతాల విద్యార్థుల మధ్య స్నేహసంబంధాలు పెంపొందుతాయన్నారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటుతూ పోటీల్లో పాల్గొనాలని సూచించారు. అనంతరం బాలబాలికలకు వివిధ కేటగిరీల్లో పోటీలను నిర్వహించారు. విజేతలకు ఫండస్ పాఠశాల యాజమాన్యం అందించిన బహుమతులను జిల్లా యువజన క్రీడాశాఖాధికారి శ్రీనివాస్‌గౌడ్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జీఎస్ టేబుల్ టెన్నిస్ అకాడమి వ్యవస్థాపకులు వికాస్, ఉషు కోచ్ విక్రమ్ గాంధీ, మహేష్, ముఫాజిల్, అఖిల పాల్గొన్నారు.

'మైటా' ఉత్సవాలకు మంత్రి శ్రీధర్‌బాబు


ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

కరీంనగర్‌టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మలేసియా తెలంగాణ తెలుగు అసోసియేషన్ (మైటా) ఆధ్వర్యంలో మలేసియాలోని కౌలలాంపూర్‌లో మూడురోజుల పాటు జరిగిన మైటా దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, త్రిపుర రాష్ట్ర హైకోర్టు చీఫ్ జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్ హాజరయ్యారు. కరీంనగర్ జిల్లాకు చెందిన రెండు తెలుగు రాష్ట్రాల అల్గి ప్రతినిధి ఉప్పుల అంజనీప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ సంతోష్‌కుమార్ పాల్గొన్నారు. మైటా అధ్యక్షుడు సైదా తిరుపతి, ఆర్గనైజర్ శివంగుల రమేశ్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా కళా ప్రదర్శనలు నిర్వహించారని అంజనీప్రసాద్ తెలిపారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

● ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

మానకొండూర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): చదువుతో పాటు క్రీడల్లో రాణించి గురుకులాల ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. మానకొండూర్ మండలంలోని దేవంపల్లి గురుకుల పాఠశాలలో సోమవారం జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, గురుకులాల్లో సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి పాఠశాలకు, ప్రభుత్వానికి పేరు తీసురావాలని సూచించారు. జోన్ లెవల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అవుతారని ఆయన తెలిపారు. అంతకు ముందు జాతీయ పతకాన్ని ఆవిష్కరించి, క్రీడా జ్యోతిని వెలిగించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల సంయుక్త కార్యదర్శి అనంతలక్ష్మి, తహసీల్దార్ బి రాజేశ్వరి, ఎంఈవో మధుసూదనాచారి, ప్రిన్సిపాల్స్ గోలి జగన్నాథం, లచ్చయ్య, అశోక్‌బాబు, జి అశోక్‌రెడ్డి, వాసు, ఇసాక్, శివప్రసాద్, శేఖర్, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట జిల్లాలకు చెందిన 1,190 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

కన్నవారిని విస్మరిస్తే శిక్షార్హులే..

● వృద్ధులకు అండగా పలు చట్టాలు



రాయికల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కుటుంబం కోసం జీవితాన్ని ధారపోశారు. సమాజం కోసం సర్వశక్తులు ఒడ్డారు. జీవిత చరమాంకంలో ఎన్నో ఛీత్కారాలు కష్టనష్టాలు అనుభవిస్తున్నారు. వృద్ధులు వారికి ఉండే హక్కులు, చట్టాలు, సంక్షేమ పథకాలపై అవగాహన లేక పోవడంతో పలువురు తమ సమస్యల పరిష్కారం కోసం ఠాణామెట్లు ఎక్కుతున్నారు. వృద్ధులకు ప్రభుత్వం, పోలీసులు అందిస్తున్న చట్టాలపై 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేకకథనం.. తల్లిదండ్రుల పోషణను విస్మరిస్తే వారిని శిక్షించేందుకు చట్టాలు ఉన్నాయి. వృద్ధులను పట్టించుకోకుంటే వారికి చట్టం అండగా ఉంటుంది. చట్టం పరిధిలో వారికున్న హక్కులు ఏంటో తెలుసుకుందాం..

● వేధింపుల నుంచి రక్షణ కోసం జాతీయ వయోశ్రీ యోజన..

వృద్ధుల్లో 50 శాతానికి పైగా వేధింపులకు గురవుతున్నట్లుగా అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ మేరకు స్పందించిన కేంద్ర ప్రభుత్వం వృద్ధుల కోసం పలు చట్టాలు రూపొందించింది. కుమారులు, కోడళ్లు ఇతర బంధువుల దూషణలు, చిత్రహింసలతో ఇబ్బంది పడేవారి కోసం జాతీయ వయోశ్రీ యోజన పేరిట పథకాన్ని ప్రవేశపెట్టింది. వృద్ధుల్లో అధికశాతం వైకల్యాలు ఇతర వ్యాధులతో పాటు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నవారే ఉన్నారు. మలిదశలో ఆసరాగా నిలవాల్సిన పిల్లలు కన్నవారిని ఆశ్రమాలు, ఇతర చోట్లలో చేరుస్తున్న ఘటనలు కోకొల్లలు. దీంతో వృద్ధులకు ఒంటరితనం శాపంగా మారింది. సామాజిక భద్రత పథకాలు వారికి ఉపయోగపడటం లేదు. అందుకే మన దేశంలో వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సంరక్షణ కోసం 2007లో కేంద్ర ప్రభుత్వం తల్లిదండ్రులు, పెద్దల పోషణ కోసం సంక్షేమ చట్టం తెచ్చినా దీనిని అమలు చేయడం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడి ఉంది.

● సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ చట్టం

ఇది 2007లో అమలైంది. ఈచట్టం ప్రకారం వయోవృద్ధుల రక్షణతోపాటు నెలసరి జీవన భృతి అందిస్తారు.. దీనికి ఆర్డీవో మేజిస్ట్రేట్‌గా వ్యవహరిస్తారు. బాధితులు ఆర్డీవోకు ఫిర్యాదు చేసుకుంటే వారి కుమారులవద్ద నుంచి జీవనభృతి కల్పించే అవకాశం ఉంది. అడప్షన్ మెయింటనెన్స్ చట్టం 1956లో అమల్లోకి తెచ్చారు. ఈ చట్టం ప్రకారం సెక్షన్30 కింద కుమారులు, కూతుళ్లకు సైతం వర్తిస్తుంది. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చట్టం కింద 1973 సెక్షన్ 125 సీఆర్‌పీసీ ప్రకారం కోర్టులో కేసు వేసుకునే అవకాశం ఉంది. బాధితుల కుమారులు, కూతుళ్ల ఆర్థిక స్థోమత బట్టి వారినుంచి జీవనభృతి కల్పించే విధంగా చట్టాలు చెబుతున్నాయి. డెయోస్టిక్ వాలంటెన్స్ చట్టం ప్రకారం సైతం వృద్ధులకు కోర్టులో కేసు వేసుకునే వీలుంది.

● ప్రభుత్వ నుంచి ఇచ్చే రక్షణలు

1999 జనవరి 13 జాతీయ వృద్ధుల పాలసీని ప్రభుత్వం ఆమోదించింది. సంక్షేమ చర్యలను వేగవంతం చేయడానికి వృద్ధులకు ప్రయోజనం కలిగించడంలో సాధికారికత కల్పించడానికి ఏర్పాటు చేశారు. అసంఘటిత రంగంలో పనిచేసే వారికి భద్రత కల్పించడానికి పెన్షన్ ఫండ్ ఏర్పాటు, వృద్ధుల కోం వసతి గృహాలు, సంరక్షణ కేంద్రాల ఏర్పాటు చేస్తోంది. సెక్షన్ 88-బి-88 డి, 88-డి, డిబి ఆదాయ పన్ను చట్టం ప్రకారం వృద్ధులకు పన్ను తగ్గింపు ఉంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వృద్ధుల ప్రయోజనం కోసం అనేక పథకాలు అందిస్తోంది. జీవనధార యోజన, జీవన్ అక్షయ్ యోజన, సీనియర్ సిటిజన్ యూనిట్ యోజనా, మెడికల్ ఇన్సూరెన్స్ అందిస్తోంది.



జాతీయ స్థాయి అర్చరీ పోటీలకు ఎంపిక


పార్థు

కోల్‌సిటీ, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): రామ గుండం పోలీస్ కమిషనరేట్‌లో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్ కుమా రుడు టి పార్థుశ్రీకృష్ణ జాతీయస్థాయి అర్చరీ పోటీలకు ఎంపికయ్యాడు. తేజస్ డిఫెన్స్ అకా డమీ కరీంనగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ గేమ్స్‌లో అర్చరీ అండర్-19 కాంపౌండ్ బోలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. నవంబరు 14 నుంచి 16 వరకు గుజరాత్‌లోని నడియాడ్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు పార్థు ఎంపికయ్యాడు. తన కుమారుడు జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా ఉత్తమ ప్రదర్శన చేసి దేశం తరఫున కూడా ప్రాతినిధ్యం వహించాలని కోరుకుంటు న్నట్టు ప్రవీణ్‌కుమార్, కోచ్ శ్రీనివాస్ తెలిపారు.

ఎస్‌యూ అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా కిషోర్


ఎస్‌యూ రిజిస్ట్రార్ వరప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిషోర్

గణేశ్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): శాతవాహన విశ్వవి ద్యాలయం పరిపాలన విభాగంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా వై.కిషోర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకు ముందు ఆయన శాతవాహన ఫార్మసీ కళాశాలలో విధులు నిర్వహించారు. విధుల్లో చేరిన అసిస్టెంట్ రిజిస్ట్రార్‌కు పలువురు అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.

అసమానతలకు వ్యతిరేకంగా రంగవల్లి పోరాటం


అభివాదం చేస్తున్న విమలక్క, ప్రొఫెసర్ కాసీం తదితరులు

● ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సమాజంలో నెలకొన్న అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప మహిళరంగవల్లి అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం రంగవల్లి వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి నందికమాన్ సమీపంలో ఏర్పాటు చేసిన విజ్ఞాన కేంద్రాన్ని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్కతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రంగవల్లి విజ్ఞాన కేంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటు చేశారన్నారు. ఆదివాసీ బిడ్డలకు అండగా నిలిచారని గుర్తు చేశారు.

ప్రజల పక్షాన పోరాడిన వీర వనిత రంగవల్లి

గొప్ప కుటుంబంలో పుట్టి ప్రజల పక్షాన పోరాటం చేసిన వీర వనిత రంగవల్లి అని ఉస్మానియ యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసీం అన్నారు. విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవంలో భాగంగా ఆయన మాట్లాడారు. ప్రజల పక్షాన నిలబడిన ప్రతీ ఒక్కరు అమరత్వం పొందారన్నారు. సాయుధ పోరాటంలో ఉద్యమించిన రంగవల్లిని ఎన్‌కౌంటర్ చేయడం హేయమైన చర్యన్నారు. పోలీసులు పట్టుకున్న తరువాత కోర్టు ఎదుట ఉంచి వారు చేసిన నేరాన్ని విచారించాలని, కానీ ఇద్దరు పురుషులను, మహిళలను ఎన్‌కౌంటర్ చేసి రాజకీయ వాతావరణాన్ని సృష్టించారని గుర్తు చేశారు.

రంగవల్లి నేటి తరానికి స్ఫూర్తిదాయకం

భూస్వామ్య, పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన విప్లవ కెరటం రంగవల్లి అని, ఆమె జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క అన్నారు. విజ్ఞాన కేంద్రం ప్రారంభోత్సవంలో భాగంగా ఆమె మాట్లాడారు. నందికమాన్ చౌరస్తాలో అమరుల జ్ఞాపకార్థం స్థూపాన్ని నిర్మించాలని అనుకున్నామని, కొన్ని కారణలతో జరగలేదని అన్నారు. సమాజానికి జ్ఞానాన్ని అందించాలనే ఉద్దేశంతోనే విజ్ఞాన కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్‌ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య మున్సిపల్ చైర్‌పర్సన్ మాధ వి, స్థానిక కౌన్సిలర్ కళ్యాణి, ప్రముఖ న్యాయవాది భగవంతరెడ్డి ఉన్నారు.

రాజన్న క్షేత్రం.. భక్తజన సంద్రం

● సుమారు 80 వేల మంది భక్తుల రాక


భక్తులతో కిటకిటలాడుతున్న రాజన్న ఆలయ ప్రాంగణం

వేములవాడ కల్చరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజనసంద్రంగా మారింది. కార్తీక సోమవారం సందర్భంగా మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆలయం కిటకిటలాడింది. ధర్మగుండంలో పవిత్ర స్నానాలను ఆచరించిన భక్తులు అనంతరం పార్వతీరాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. కోడె మొక్కు క్యూలైన్‌లోని భక్తులకు స్వామివారి దర్శనానికి సుమారు ఐదుగంటల సమయం పట్టింది. సోమవారం సుమారు 80 వేల మంది భక్తులు రాజన్నను దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో వినోద్‌రెడ్డి నేతృత్వంలో అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కార్తీక సందడి

ధర్మపురి, కోటిలింగాలలో గోదావరి హారతి

వేములవాడ, కొండగట్టులో ప్రత్యేక పూజలు, దీపోత్సవం

ధర్మపురి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి క్షేత్రంలో రెండవ సోమవారం కార్తీక సందడి నెలకొంది. లక్ష్మీ నృసింహ స్వామి, అను బంధ శ్రీ రామలింగేశ్వ స్వామి, అక్కపెల్లి రాజ రాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. గోదావరి నదిలో భక్తులు కార్తీక స్నానాలు ఆచరించారు. నరసింహుని ఆలయంలో భక్తులు అభిషేకాది పూజలు, కుంకుమార్చన, స్వామి వారల నిత్య కళ్యాణం జరిపించి పూజలు చేశారు. స్వామి వారలకు ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ, వేద పారాయణదారు పాలెపు ప్రవీణ్ కుమార్‌శర్మ నిత్య పూజలు, అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు. శేషప్ప కళా వేదికపై శృంగేరి ఆస్థాన పండితులు బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపెల్లి సంతోషశర్మ కార్తీక మాసం గురించి సోమవారం పురాణ ప్రవచనం చేశారు.

పదో రోజు ఘనంగా గోదావరి హారతి

కార్తీక మాసం పురస్కరించుకుని ధర్మ పురి వద్ద గోదావరి హారతి పదో రోజు సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, బొజ్జ రమేష్‌శర్మ సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోటిలింగాలలో గోదావరి హారతి

వెల్గటూర్, (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం రెండో సోమవారం సందర్భంగా ప్రఖ్యాత శైవ క్షేత్రం కోటిలింగాలలో గోదావరి హారతి కార్యక్రమాన్ని అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వారలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గోదావరి మాతకు పూజలు చేసి గోదావరికి హారతినిచ్చారు. కార్తీక మాసంలో శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయంలో నిత్య దీపోత్సవం, ప్రతీ సోమవారం గోదావరి హారతి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ అర్చకులు తెలిపారు. అర్చకులు నాగ రాజు శర్మ, సంజీవ్ శర్మ భక్తులు పాల్గొన్నారు. సోమవారం సందర్భంగా శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు కార్తీక దీపాలు వెలిగించి గోదావరి నదిలో వదిలారు.

వేములవాడలో సామూహిక కార్తీక దీపోత్సవం

వేములవాడ కల్చరల్, (ఆంధ్రజ్యోతి): వేములవాడ రాజరాజేశ్వరస్వామి క్షేత్రంలో సామూహిక కార్తీక దీపోత్సవం వైభవంగా కొనసాగుతోంది. ఆలయంలోని కళావేదిక ప్రాంగణంలో సోమవారం ఆలయ ఈవో వినోద్‌రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు దీపాలను వెలిగించారు. ధర్మపురికి చెందిన నరహరి శాస్త్రీయ సంగీతం భక్తులను ఆకట్టుకుంది. అర్చకులు రాజేశ్వర శర్మ, దుమాల నాగరాజు శర్మ, వెంకటయ్య, ఏఈవో జయకుమారి, సూపరింటెండెంట్ పూజిత, తిరుపతిరావు, పీఆర్వో అశోక్ తదితరులు ఉన్నారు.

వేములవాడ రాజరాజేశ్వరస్వామి ఆలయంలో సోమవారం మహాలింగార్చన ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివారం దేవతలకు అర్చనలు చేపట్టారు. రాత్రి ఆలయ అద్దాల మండపం వద్ద లింగాకరంలో దీపాలను వెలిగించి మహాలింగార్చన నిర్వహించారు.

కొండగట్టులో కార్తీక దీపోత్సవం

మల్యాల, (ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజనేయస్వామి సన్నిధిలో నిర్వహిస్తున్న కార్తికదీపోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులతో కలిసి ఆగమ పాఠశాల విద్యార్థులు కార్తిక దీపాలు వెలిగించారు. పర్యవేక్షకులు చంద్రశేఖర్, అర్చకులు, వేదపండితులు పాల్గొన్నారు.


రాజన్న ఆలయంలో సామూహిక దీపోత్సవంలో పాల్గొన్న మహిళలు





ధర్మపురిలో భక్తుల పవిత్ర స్నానాలు, గోదావరిలో దీపాలు వదులుతున్న మహిళలు, కోటిలింగాల, కొండగట్టులో పూజలు, వేములవాడలో మహాలింగార్చన

దరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం నగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ బోధించుటకు మహిళా అధ్యాపకుల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ మాలతి ప్రకటనలో తెలిపారు. నెట్/సెట్ అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 18న కళాశాలలో నిర్వహించే రాత, డెమో, ఇంటర్వ్యూకు ఉదయం 9గంటలకు కళాశాలలో హాజరు కావాలని కోరారు.

షార్ట్ ఫిలిం మేకర్స్ అసోసియేషన్ ఎన్నికలు

సుభాష్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ షార్ట్ ఫిలిం మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ఎన్నికలను నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో అధ్యక్షురాలిగా సీతామాలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా కనపర్తి శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడిగా ఆసంపల్లి శ్రీనివాస్, కార్యదర్శిగా నడిమెట్ల గణేష్, ఉపాధ్యక్షులు రేచవేని సదన్, లోకిని కుమార్, ప్రచారకార్యదర్శిగా రుద్రోజు వాయుకుమార్, సభ్యునిగా చింత శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

'మానేరు రివర్‌ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టాలి'

కరీంనగర్ అర్బన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మానేరు నదిపై నిర్మిస్తున్న మానేరు రివర్‌ఫ్రంట్‌కు తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ ఎమ్మెల్యే వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని ఆయన అభిమానులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం వెలిచాల జగపతిరావు అభిమానులు సమావేశమై సాధన సమితిని ఏర్పాటు చేసుకున్నారు. సాధన కమిటీ కన్వీనర్‌గా సరిళ్ల రతన్, కో కన్వీనర్‌గా గండి రాజేశ్వర్ అడ్వైజర్లుగా దర్శనాల నారాయణ, ఎండీ ఖషీద్, పులి నర్సింహారావు డైరెక్టర్‌గా చిందం శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు.

కరాటేలో అద్విత విద్యార్థి ప్రతిభ

కరీంనగర్ స్పోర్ట్స్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డిలో ఇటీవల నిర్వహించిన 68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర కరాటే మీట్‌లో అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌కు చెందిన 8వ తరగతి విద్యార్థి విశ్వక్‌సేన్ ప్రతిభ కనబరిచి స్వర్ణపతకం గెల్చుకున్నాడు. వచ్చే నెలలో పంజాబ్‌లో జరగనున్న నేషనల్స్‌కు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థి విశ్వక్‌సేన్‌ను, కోచ్, పీఈటీలను పాఠశాల ఎండీ అనుదీప్ సొగాని, ప్రిన్సిపాల్ మాధురి శ్వేత అభినందించారు.

అబుల్ కలాం ఆశయ సాధనకు కృషి

-కలెక్టర్ పమేలా సత్పతి -జిల్లావ్యాప్తంగా అబుల్ కలాంకు ఘన నివాళి



కరీంనగర్‌లో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ పమేలాసత్పతి, మేయర్ సునీల్‌రావు, గంగాధరలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్ టౌన్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాల సాధనకు కృషి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. సోమవారం మైనార్టీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సమా వేశ మందిరంలో జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, మేయర్ యాదగిరి సునీల్‌రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తదితరులు కలాం చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మైనార్టీ సంక్షేమ అధికారి పవన్‌కుమార్, డీఆర్‌వో వెంకటేశ్వర్లు, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ అనిల్, డీవైఎస్‌వో శ్రీనివాస్, మైనార్టీ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

●కరీంనగర్ క్రైం: డీసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు ఎండీ తాజొద్దీన్ ఆధ్వర్యంలో అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్‌రెడ్డి, ఎండీ తాజొద్దీన్ పాల్గొన్నారు. మైనార్టీ సెల్ అధ్యక్షులు మహ్మద్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో నగరంలోని ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్ జరిగిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ రహమాన్, బస్వరాజ్ శంకర్, నిహాల్ అహ్మద్, లయీక్, ఇర్ఫాన్, చాంద్, షహెన్షా, ఆషీఫ్, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

●కరీంనగర్ రూరల్: కరీంనగర్ మండలం మొగ్దుంపూర్ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌లో వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ పొరండ్ల చంద్రమోహన్ పాల్గొన్నారు.

●గణేశ్‌నగర్: ఎస్సారార్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణ, ముస్లిం గ్రాడ్యుయేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

●గంగాధర: విద్యా వ్యవస్థలను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడానికి సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధరలోని చొప్పదండి నియోజకవర్గ మైనారిటీ గురుకుల బాలిక పాఠశాలలో జాతీయ విద్యా దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్‌కలాం ఆజాద్ స్ఫూర్తితో మైనారిటీ గురుకుల పాఠశాలలు విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థినిలు చేసిన పిరమిడ్ నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వారుణీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజితశ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి పాల్గొన్నారు.

వివేకానందలో మేనేజ్‌మెంట్ విద్యార్థుల క్లబ్

గణేశ్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ఇన్నోమైండ్స్ పేరిట మేనేజ్‌మెంట్ విద్యార్థుల క్లబ్ ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ఎస్‌వీ శ్రీరంగప్రసాద్ హాజరై మాట్లాడారు. ఈనాటి పోటీ ప్రపంచంలో రాణించాలంటే విద్యార్థులు అన్ని విషయాలలో జ్ఞానం సంపాదించుకోవాలన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయ మేనేజ్‌మెంట్ విభాగ అధిపతి మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ విభాగ అధిపతి కిరణ్ కుమార్ మాట్లాడుతూ క్లబ్ యొక్క ఉద్దేశ్యాలను వివరించారు.

'రాష్ట్రంలో ఒగ్గు కథకు ప్రత్యేక స్థానం'

కరీంనగర్ రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఒగ్గు కథకు ప్రత్యేక స్థానం ఉందని జిల్లా ఒగ్గు బీర్ల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఒగ్గరి రాజు తెలిపారు. సోమవారం కరీంనగర్ మండలం బొమ్మకల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ జిల్లా ఒగ్గు బీర్ల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం సంయుక్తంగా ఒగ్గు కథ మహోత్సవం కార్యక్రమాన్ని కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఒగ్గు బీర్ల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మీస బీరయ్య, కడారి కుమారస్వామి పాల్గొన్నారు.

'కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి'

సుభాష్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): చనిపోయిన కార్మికులకు సంబంధించి నష్టపరిహారం ఇప్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు అలువాల ప్రశాంత్ కోరారు. సోమవారం లేబర్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని బసంత్‌నగర్ పరిధిలో గల ఓ క్వారీలో ప్రమాదవశాత్తు జేసీబీ ఆపరేటర్ చనిపోయాడన్నారు. అతనికి ఎలాంటి ఇన్సూరెన్స్ లేదని ఆరోపించారు. సుల్తానాబాద్ మండలంలోని ఓ గోదాంలో 25 సంవత్సరాల యువకుడు మరణించాడన్నారు. ఈ రెండు కుటుంబాలకు నష్టపరిహారం అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అలువాల శంకరయ్య, కడెం కరుణాకర్ పాల్గొన్నారు.

ముగిసిన బ్రహ్మోత్సవాలు

కరీంనగర్ కల్చరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వావిలాలపల్లి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిసాయి. కార్యక్రమంలో కార్పొరేటర్ మేచినేని వనజ, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మేచినేని అశోక్‌రావు, బీవీరావు పాల్గొన్నారు.

వారధి కోసం పోరుబాట

(5వ పేజీ తరువాయి)

ప్రయాణిస్తే జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి వీలుకలుగుతుంది. ఈ మండలాల్లోని 120 గ్రామాల ప్రజలకు బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

● పర్యాటకంగా అభివృద్ధికి అవకాశం

బ్రిడ్జి నిర్మాణంతో మైసమ్మ గుట్ట వద్ద డ్యాం బ్యాక్ వాటర్‌లో మునగని మూడు వేల ఎకరాల భూమి ఉన్నది. ఈ భూమిని ప్రభుత్వం వివిధ అవసరాలకు వినియోగించుకోవడానికి వీలు కలుగుతుంది. మైసమ్మ గుట్టను పర్యాటక కేంద్రంగా మార్చి ప్రభుత్వం ఆదాయం పొందే అవకాశం ఉంది. గతంలో ఈ గుట్టను కేంద్రంగా చేసుకొని బోట్ నడిపేందుకు సర్వే నిర్వహించారు. గన్నేరువరం మండలంలోని కాసింపేటలో మానసాదేవి ఆలయం ఉంది. ఈ ఆలయానికి రోజు వందలాది మంది భక్తులు వస్తుంటారు. మానేరు మీదుగా వంతెన నిర్మిస్తే ఆలయానికి వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉంటుంది. మూడు మండలాల ప్రజలకు ఉపయోగంగా ఉండే ఈ వంతెన నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఆలయాల్లో కార్తీక సోమవార శోభ



పాతబజార్ గౌరీశంకరాలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

కరీంనగర్ కల్చరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): నగరంలోని పలు శివ, కేశవాలయాల్లో కార్తీక రెండవ సోమవారం సందర్భంగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పాతబజార్ గౌరీశంకర, కమాన్‌రోడ్ రామేశ్వర, భగత్‌నగర్ భవానీశంకర, ఆదర్శనగర్ రాజరాజేశ్వర, జెడ్‌పి క్వార్టర్స్‌లోని శివాలయాలు, చైతన్యపురి మహాశక్తి, భగత్‌నగర్ అంజనాద్రితో పాటు పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దీపాలు వెలిగించి పూజలు జరిపారు. వేంకటేశ్వర, రామ, ఆంజనేయస్వామి ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. ఆయా ఆలయాల అధికారులు, నిర్వాహకులు భక్తుల కోసం ఏర్పాట్లు చేశారు.

'తప్పుదోవ పట్టిస్తున్న డీఈవో'

కరీంనగర్ టౌన్, నవంబరు 15 (ఆంధ్రజ్యోతి): డీటీఎఫ్, టీపీటీఎఫ్ ఇచ్చిన ధర్నా నోటీసులోని చాలా డిమాండ్లను పరిష్కరించామంటూ డీఈవో తప్పుడు ప్రకటన జారీ చేసి ఉపాధ్యాయులను, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని డీటీఎఫ్, టీపీటీఎఫ్ నాయకులు ఆవాల నరహరి, తూముల తిరుపతి, పోరెడ్డి దామోదర్‌రెడ్డి, చంద్రశేఖర్ ఒక సంయుక్త ప్రకటనలో విమర్శించారు. ఉపాధ్యాయుల డిమాండ్లను డీఈవో పరిష్కరించలేదని ఆరోపించారు. 13న కలెక్టరేట్ ముందు ధర్నా కొనసాగుతుందని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

'బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయండి'



మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ప్రకాష్

గణేశ్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ ప్రెస్ భవన్‌లో 13న నిర్వహించే బీసీ కుల గణన చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం సంఘ కార్యాలయం నిర్వహించిన బీసీ సంక్షేమ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సదస్సుకు ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లాలోని అన్ని బీసీ కుల సంఘాల నాయకులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కనకయ్యగౌడ్, రాచమల్ల రాజు, రంగు సంపత్, దొగ్గలి శ్రీధర్, నారోజు రాకేష్‌చారి, మాదాసు సంజీవ్, రవీందర్, పర్శరాం పాల్గొన్నారు.

'సమగ్ర సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి'

కరీంనగర్ రూరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్ ఎన్యూమరేటర్లకు సూచించారు. సోమవారం కరీంనగర్ మండలం నగునూర్ గ్రామంలో ఇంటింటి సర్వేను ఆర్డీవో మహేశ్వర్‌తో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేటర్లు చేస్తున్న సర్వేను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటికి వెళ్ళి సర్వే చేయాలని సూచించారు. మండలంలో మొత్తం 10,400కుటుంబాలు ఉండగా ఆదివారం, సోమవారం 1300 కుటుంబాల్లో సర్వే పూర్తయినట్లు ఎంపీడీవో సంజీవరావు తెలిపారు.

●కరీంనగర్ టౌన్: సమగ్ర కుటుంబ సర్వేను లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అన్నారు. సోమవారం రేకుర్తిలో సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎన్యూమరేటర్లతో కలిసి పలు ఇళ్ళకు వెళ్ళి సర్వేచేస్తున్న తీరును పరిశీలించారు.

●ఇల్లందకుంట: మండలంలోని టేకుర్తి, చిన్నకోమటిపల్లె గ్రామాల్లో సర్వే చేస్తున్న ఇళ్లను మండల ప్రత్యేకాధికారి కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు.



సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మీకిరణ్

అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో 10,706 ఇళ్లకు గాను ఇప్పటి వరకు 1000 ఇళ్లను సర్వే చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో పల్లయ్య, ఎంపీవో రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

'రాముడు లోకానికి ఆదర్శప్రాయుడు'

కరీంనగర్ కల్చరల్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తన జీవిత విధానం ద్వారా నైతిక, మానవీయ విలువలను లోకానికి చాటిచెప్పిన శ్రీరాముడు అందరికీ ఆదర్శప్రాయుడని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్ సంయుక్త కార్యదర్శి జీవీ శ్యాంప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం జాతీయ సాహిత్య పరిషత్ ఆధ్వర్యంలో, బ్లూబెల్స్ స్కూల్ సౌజన్యంతో జూమ్ వేదికగా కంకంటి పాపరాజు రచించిన ఉత్తర రామాయణం కావ్య గానం-వ్యాఖ్యానానికి ఆయన అతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలి రోజు కథా రచయిత కలుకోట్వల మనోహరాచారి కావ్య గానం చేయగా ప్రముఖ పద్య కవి, అవధాని, సాహితీవేత్త డాక్టర్ గండ్ర లక్ష్మణరావు వ్యాఖ్యానం చేశారు. డాక్టర్ పొన్నం రవిచంద్ర, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు జంగ మనోహర్‌రెడ్డి మాట్లాడారు. పరిషత్ అధ్యక్షుడు గాజుల రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నంది శ్రీనివాస్, సమన్వయకర్త స్తంభంకాడి గంగాధర్, కవులు, రచయితలు పాల్గొన్నారు. ప్రతీ సోమ, మంగళవారాల్లో సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు లక్ష్మణరావు వ్యాఖ్యానం కావ్య పరిసమాప్తి వరకు కొనసాగనుంది.

మట్టి అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ పట్టివేత

హుజూరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రంగాపూర్, కొత్తపల్లి శివారులోని గుట్టల నుంచి మట్టి అక్రమంగా తరలిస్తున్న ఒక టిప్పర్, ఎక్స్‌కవేటర్‌ని రెవెన్యూ అధికారులు సోమవారం సాయంత్రం పట్టుకున్నారు. కొన్ని రోజులుగా ప్రభుత్వ భూమి నుంచి కొందరు వ్యక్తులు అక్రమంగా మట్టి తరలిస్తున్నారని ఫిర్యాదులు వచ్చాయి. తహసీల్దార్ కనకయ్య ఆదేశాల మేరకు ఆర్ఐలు రంజిత్, శేఖర్ సంఘటన స్థలానికి వెళ్లారు. రెవెన్యూ అధికారులను రావడాన్ని గమనించి ఏడు టిప్పర్లు, ఒక ఎక్స్‌కవేటర్ తీసుకొని పారిపోయారు. అక్కడే ఉన్న ఒక టిప్పర్‌ను, ఒక ఎక్స్‌కవేటర్‌ను అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. రెవెన్యూ అధికారుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తిరుమల్ తెలిపారు. ఎగతా ఏడు టిప్పర్లను త్వరలోనే పట్టుకుని వారిపై కేసు నమోదు చేస్తామన్నారు.

'సీఎంను విమర్శించే స్థాయి కౌశిక్‌రెడ్డికి లేదు'

హుజూరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని విమర్శించే స్థాయి హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి లేదని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాలతో సంబంధం లేని ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి లాగడం నీచమైన చర్య అని తెలిపారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తిపై గౌరవం లేకుండా మాట్లాడడమే కాకుండా వారి కుటుంబ సభ్యుల గురించి కూడా మాట్లాడడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. కుటుంబ సభ్యులను అడ్డం పెట్టుకొని ఎమ్మెల్యే పదవిని పొందిన కౌశిక్‌రెడ్డి సీఎం కుటుంబ సభ్యులపై మాట్లాడడం సిగ్గు చేటన్నారు. కౌశిక్‌రెడ్డికి హుజూరాబాద్ ప్రజలే గుణపాఠం చెబుతారని అన్నారు.

ప్రమాదంలో గాయపడ్డ మాజీ ఎంపీటీసీకి పరామర్శ

గంగాధర, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సర్వారెడ్డిపల్లి మాజీ ఎంపీటీసీ కరబూజ తిరుపతిగౌడ్‌ను సోమవారం రామడుగు సింగిల్ విండో అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు, గంగాధర సింగిల్ విండో అధ్యక్షుడు దూళం బాలగౌడ్‌లు పరామర్శించారు. ఇటీవల తిరుపతి గౌడ్ ప్రమాదానికి గురై కాలుకు తీవ్రగాయమైంది. ఈసందర్భంగా వారు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

దేశిని చిన్నమల్లయ్య సేవలు మరువలేనివి



దేశిని చిన్నమల్లయ్య విగ్రహానికి పూల మాల వేస్తున్న గౌడ సంఘం నాయకులు, మంత్రి సతీమణి మంజుల

చిగురుమామిడి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య నియోజకవర్గానికి, రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సతీమణి మంజుల అన్నారు. దేశిని చిన్న మల్లయ్య వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని బొమ్మనపల్లిలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌గా రాజకీయ జీవితం ప్రారంభించి హుస్నాబాద్ సమితి ఉపాధ్యక్షుడిగా, ఇందుర్తి నియోజకవర్గం నుంచి నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజలకు సేవలు అందించారన్నారు.

'ఎస్సారెస్పీ భూములు కాపాడాలి'

హుజూరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని బోర్నపల్లి, కొత్తపల్లి రోడ్‌లోని ఎస్సారెస్పీ భూములను కాపాడాలని సోమవారం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌కి వినతిపత్రం సమర్పించినట్లు యువజన కాంగ్రెస్ నాయకుడు టి శ్రావణ్ తెలిపారు. ఎస్సారెస్పీ డివిజన్-1 పరిధిలో ప్రధాన కాలువకు ఎడమ, కుడి వైపులా ఉన్న ప్రభుత్వ భూములను అక్రమించుకొని నివేశన స్థలాలు నిర్మించుకుంటున్నారన్నారు. మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. దీనిపై విచారణ జరుపుతామని అడిషనల్ కలెక్టర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

మత్తు పదార్థాలపై అవగాహన

సైదాపూర్, నవంబరు 11(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వెన్కేపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులకు ఎక్సైజ్ అధికారులు మత్తు పదార్థాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు.

ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

హుజూరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో టీపీసీసీ ఎస్సీ సెల్ మాజీ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మోరె అజయ్, రవి, దావీద్, రవితేజ, సాయితేజ, నాగరాజు, రాజేష్, కార్తికేయ, వినయ్, అజయ్, నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న న్యాయాధికారి కె వెంకటేష్

చిగురుమామిడి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ, న్యాయాధికారి కె వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, ముల్కనూర్‌లోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సోమవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఎటు వంటి చెడు వ్యసనాలకు బానిస కాకుండా లక్ష్యాన్ని సాధించాలన్నారు. క్షణికావేశంలో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. రాజ్యాంగం, పలు రకాల చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ బండి రాజేష్, కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ సంపత్ కుమార్, కస్తూర్బా, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

'వాగులో నిర్మించిన దారిని తొలగించాలి'

గంగాధర, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మత్తడి వాగును ఆక్రమించుకుని కొందరు దారిని నిర్మించారని, ఆ దారిని తొలగించాలని మండలంలోని లక్ష్మీదేవిపల్లి రైతులు సోమవారం తహసీల్దార్ అనుపమకు వినతి పత్రం అందించారు. ఆక్రమణకు గురైన వాగును పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు.

గీత కార్మికుడి మృతికి సంతాపం

చిగురుమామిడి, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సుందరగిరికి చెందిన కక్కెర్ల కృష్ణస్వామిగౌడ్ తాటి చెట్టుపై నుంచి ఆదివారం మృతి చెందాడు. ఆయన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటనలో సంతాపం తెలిపారు. కృష్ణస్వామి గౌడ్ కుటుంబాన్ని అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు.

ఎమ్మెల్యేకు విద్యార్థినుల కృతజ్ఞత



ఎమ్మెల్యే సర్ అక్షరాల రూపంలో కూర్చున్న విద్యార్థినులు

తిమ్మాపూర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని జ్యోతిబా పూలే పాఠశాల విద్యార్థినులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం పాఠశాల ప్రాంగణంలో ఎమ్మెల్యే సర్ అనే అక్షరాల మాదిరిగా కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు తెలిపిన వెంటనే స్పందించి వాటిని ఎమ్మెల్యే స్పందించి పరిష్కరించారన్నారు. అందుకే తాము ఇలా కృతజ్ఞతలు తెలుపుతున్నామని చెప్పారు.

రైతులను అయోమయానికి గురి చేయడం సరి కాదు

శంకరపట్నం, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): సన్నరకం వరిధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బోనస్‌పై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ రైతులను అయోమయానికి గురి చేసే విధంగా మాట్లాడడం సరి కాదని మాజీ జడ్పీటీసీ, టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో మిల్లర్లు ప్రభుత్వానికి సీఎంఆర్ బాకీపడ్డారని, దానిపై స్పష్టత వచ్చే వరకు ఆగడంతో ధాన్యం కొనుగోళ్లలో కొంత జాప్యం జరిగిందన్నారు. ఇప్పటి వరకు మండల కేంద్రంలో 26 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశారని తెలిపారు. రైతులకు భరోసా కల్పించాల్సిన మంత్రి వారిని అయోమయంలో పడేసే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులు పండించిన ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తుందన్నారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గోపగోని బసవయ్య, కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి ఆలయ చైర్మన్ మల్లారెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు నాంపల్లి తిరుపతి పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న టీపీసీసీ మెంబర్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్

15 వరకు ఓపెన్ యూనివర్సిటీ అడ్మిషన్లు

హుజూరాబాద్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూరవిద్యలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో అడ్మిషన్ పొందడానికి ఈ నెల 15వరకు అవకాశం ఉన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇందిరా దేవి, స్టడీ సెంటర్ కో ఆర్డినేటర్ కొత్తిరెడ్డి మాల్లారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు ట్యూషన్ ఫీజు చెల్లించాలని సూచించారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి సమాచారానికి అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో సంప్రదించాలన్నారు.

భవిష్యత్తులో విద్యుత్ శక్తిదే కీలక పాత్ర

హుజూరాబాద్‌రూరల్, నవంబరు 11: భవిష్యత్తులో విద్యుత్ శక్తి కీలక పాత్ర పోషిస్తుందని మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. మండలంలోని సింగాపూర్ కిట్స్‌లో సోమవారం అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ విద్యా సంస్థలు, పారిశ్రామిక సంస్థలను అనుసంధానం చేసేందుకు ఏఐసీటీఈ ఈ ప్రోగ్రాంను నిర్వహిస్తోందన్నారు. రాబోయే రోజుల్లో సాంప్రదాయేతర ఇంధ్రవనరులు, సౌర, పవన విద్యుత్ విరివిగా వాడాల్సి వస్తుందన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు ఈ విషయంపై దృషి సారించాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ కందుకూరి శంకర్, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్య పాల్గొన్నారు.

'దళితులపై దాడిని ఖండిస్తున్నాం'

సుభాష్‌నగర్, నవంబరు 11 (ఆంధ్రజ్యోతి): దళితబంధు అడిగిన దళితులపై పోలీసులు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కొమురయ్య, జిల్లా ఇన్‌చార్జి వంతడ్పుల సంపత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మంజూరైన దళితబంధు రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని కోరుతూ దళితులు అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతుంటే పోలీసులు వారిపై లాఠీచార్జి చేశారని ఆరోపించారు. వారు మంజూరైన నిధులను విడుదల చేయాలని కోరితే దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దళితులపై దాడులు చేయడమేనా ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలన అంటే అని ప్రశ్నించారు. వెంటనే వారి నిధులు విడుదల చేయాలని కోరారు.